ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మీడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305



తెలుగు దిన పత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
మంగళవారం 12 మార్చి 2024
పేజీలు 8

# పోలీస్ వేల్ఫేర్ సోసైటీ ఫిల్లింగ్ స్టేషన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్






**నిజామాబాదు ప్రజాజ్యోతి మార్చ్ 11:** ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ వారి ఔటు లైటు పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహణకు గాను నిజామాబాద్ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో పెట్రోల్ పంపు ను సోమవారం నాడు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రారంబోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేటు పెట్రోల్ బంకుల కంటే కూడా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే ఔట్ లైట్లు ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నాయని అన్నారు. అంతేకాకుండా పోలీస్ శాఖ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నడపబడే ఈ పెట్రొల్ బంక్ నుండి వచ్చే లాభాలను పోలీసు కుటుంబాల సంక్షేమానికి వెచ్చించనున్నమని పోలీస్ కమీషనర్ కల్వేశ్వర్ సింగినవార్ ని అభినందించారు. అంతేకాకుండా ఈ ఔట్ లైటు పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలియజేశారు. అనంతరం పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగినవార్, ఐ.పి.యస్, మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్, పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పెట్రొల్ బంక్ నుండి వచ్చే లాభాలను పూర్తిగా పోలీస్ కుటుంబాల సంక్షేమానికి వినియోగిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ సి.జి.యం శుభ్రత్ రత్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఐ.ఓ.సి ఔట్ లైటు ను ప్రారంభించడం ఇదే ప్రధమం అని అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఈ ఐ.ఓ.సి ఔట్ లైటు అమ్మకం విషయంలో పరిశ్రమలో తేలింది ఏమిటంటే ప్రైవేటు ఔట్ లైటు కంటే ప్రభుత్వ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ జైళ్లశాఖ తదితర శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే ఔట్ లైట్లకు ప్రజలు పూర్తి నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ ఈ ఔట్ లైట్లు లాభాలతో నడుస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఐ.పి.ఎస్ బి. చైతన్య రెడ్డి, సీనియర్ మేనేజర్ మోహన్ కిషోర్, నిజామాబాద్, ఆర్మూడ్ ఎ.సి.పి లు,రాజా వెంకట్ రెడ్డి, నాగయ్య, నిజామాబాద్ ఐ.ఓ.సి.సి.ఎల్ ఆఫీసర్ క్రాంతి కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్స్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 11:** ఇందూర్ పట్టణం రాజీవ్ గాంధీ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి /షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారు మాట్లాడుతు పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి, వారి కుటుంబానికి ఆర్థిక భరోసాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష నూటపాదహారు రూపాయలు పంపిణీ చేస్తుందని,ఈ చెక్కులు జారీ చేయడంలో జాప్యం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం అర్జీ పెట్టుకున్న అర్హులందరికీ వీలైనంత త్వరగా చెక్కులు విడుదల చేయాలనీ సూచించారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానన్న హామీ నెరవేర్చాలని ఆడబిడ్డలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు, ఈ రోజు నగరంలో అర్హులైన 895 మందికి చెక్కుల పంపిణీ జరుగుతుందని అందులో కల్యాణ లక్ష్మి 211, షాది ముబారక్ 684 పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు అనంతరం అర్హులైన వారికీ వారి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, బిజెపి కార్పొరేటర్లు, నాయకులు ఎమ్మార్వోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్తిగా బాజిరెడ్డి?

## ప్రజల్లో మాస్ లీడర్ గా పేరు

**నిజామాబాదు ప్రజాజ్యోతి మార్చ్ 11:** ఎన్నికలు వచ్చాయంటే పార్టీలు పోటిలో ఉండి అధికారంలో ఉన్న భాజపా తమ అధికారాన్ని కాపాడుకోవడానికి, ప్రతిపక్షంలో ఉన్న బి ఆర్ ఎస్, కాంగ్రేస్ పార్టీలు అధికారంలోకి రావడానికి జరిగే ముక్కోనపు సమరంలో ఈ సారి విజయబావుట ఎగురావేయాలని కసిగా ఉండడంతో లోకసభ ఎన్నికలు రసవత్తరంగ మారానున్నాయి. ఈ సమరంలో ఎన్నో ఎత్తుకు పై



ఎత్తులతోపాటు ప్రజలను ఆకర్షించ దానికి వివిధ పథకాలను ప్రవేశపెట్టి ఓటర్లును ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నారు . అయితే ఇది ఒక వైపు జరిగే తంతు మాత్రమే. ఇక రెండో విషయానికి వస్తే బలమైన అభ్యర్థులను బరిలోకి దించడమన్నమాట. ప్రత్యర్థులను చిత్తుచేసే సమర్థవంతమైన అభ్యర్థితోపాటు ఆ సెగ్మెంట్ లో సామాజికవర్గం యొక్క బలం. ఎదుటి అభ్యర్థులను ఢీ కొట్టే సైర్యం వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకుంటారు. గత శాసనసభ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్తులు పోటీచేసి అధిక స్థానాల్లో ఓటమి పాలైయ్యారు . ఇక పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల వేటను మొదలెట్టింది. రాష్ట్రంలో అన్ని స్థానాలకంటే నిజామాబాద్ ఎంపీ సెగ్మెంట్ పై ప్రత్యేక దృష్టి మిగతా 2లో..

## ఆర్మూర్ మున్సిపల్ బడ్జెట్ రూ.19 కోట్ల 67 లక్షలు




**ఆర్మూర్, మార్చి 11: ( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మున్సిపల్ ఆదాయ అంచనా బడ్జెట్ ను రూ.19 కోట్ల 67 లక్షల 95 వేలుగా నిర్ణయించారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశపు హాల్ లో సోమవారం ఇంచార్జ్ చైర్మన్ షేక్ మున్ను అధ్యక్షతన బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యయా అంచనా బడ్జెట్ ను రూ.18 కోట్ల 81 లక్షల 20 వేలుగా నిర్ణయించారు. 2023 - 24 మిగులు బడ్జెట్ గా రూ. 86 లక్షల 70 వేలుగా నిర్ణయించారు. ఆదాయ వ్యాయా. సవరణ అంచనాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వైస్ చైర్మన్ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం సాఫీగా జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాజు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం



రుద్రూర్, మార్చ్ 11 (ప్రజా జ్యోతి) :
రుద్రూర్ మండలంలోని రాయకూర్ గ్రామంలో గల సహకార సంఘం సొసైటీలో 34 సంవత్సరాలుగా విధులు నిర్వహించి సెక్రెటరీగా పదవి విరమణ మహోత్సవం చేసిన టి.గంగారాం పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయనను పులా మాలలు శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సంఘ సెక్రటరీ ఇంచార్జీగా ఈ. సాయి కిరణ్ బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పరుచూరి సంఘమేశ్వర్ రావు, సంఘ ఉపాధ్యక్షులు తోట అరుణ్ కుమార్, సంఘ డైరెక్టర్లు షేక్ రియాజ్ పాషా, ఓదెలా సత్తయ్య, తాటె సవిత, సుశీల బాయి, తోట భాస్కర్, కర్రోళ్ల రాజయ్య , ఎన్ డిసిసిబి బ్యాంక్ మేనేజర్ గణేష్, సంఘ పరిధిలోని గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ బెగారి గంగారాం, ఎం.నిర్మల రమేష్ , రాణంపల్లి ఎంపీటీసీ షేక్ గౌస్, రాయకూర్ మాజీ ఉపసర్పంచ్ పండిరోల్లా చిన్న గంగారాం, గ్రామ పెద్దలు గోవింద్ రావు, లక్ష్మయ్య , ఎస్. కే.మస్తాన్, ఎం సుధాకర్ రావు , గోపాల్ రావు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 11:
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖలో వివిధ పోస్టుల కోసం దళారులను నమ్మి మోసపోవద్దని, దరఖాస్తు గడువు సోమవారంతో ముగిసిందని నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం సుదర్శనం గారు తెలియజేశారు. ఆర్ బి ఎస్ కే లో మరియు జాతియ ఆరోగ్య మిషన్లో వివిధ పోస్టుల కోసం అనగా వైద్యాధికారులు, MLHP లు, స్టాఫ్ నర్సులు, డాటా ఎంట్రీ ఆపరేటర్, న్యూట్రిషన్ కౌన్సిలర్, ఎపిడమాలజిస్ట్, ఏఎన్ఎం, ఫార్మాసిస్టు మరియు డిస్ట్రిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉద్యోగాల కోసం ఇచ్చిన నోటిఫికేషన్ దరఖాస్తు గడువు సోమవారం సాయంత్రం ముగిసింది. కావున ఈ పోస్టులన్నీ పూర్తి పారదర్శకంగా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమే నియామకాలు చేపడతామని తెలియజేశారు. నియామకాల విషయంలో ఎలాంటి దళారులు, పైరవీకారులు, రికమండేషన్ను అంగీకరించమని తెలియజేశారు. దరఖాస్తుదారులు పైరవీకారులను నమ్మి వారికి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని సూచించారు. ఇంతకు ముందు జరిగిన అన్ని నియామకాలు పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు, దరఖాస్తుదారులకు పైరవీలకు సంబంధించిన సమాచారం తెలిస్తే మా కార్యాలయంలో తెలియజేయాలని కోరారు.

# బి ఆర్ ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలు నరకం చూశారు

*-ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వ పాలన కొనసాగాలి*

*-కెసిఆర్ పాలన నియంత*

*పాలనలాగ కొనసాగింది*

*-ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్*



నిజామాబాదు ప్రజాజ్యోతి మార్చ్ 11:
తెలంగాణ రాష్ట్రం ఏ ఆకాంక్ష తో ఐతే తెచ్చుకున్నామో గత తొమ్మిదిన్నర ఏళ్లు గా కేసిఆర్ ప్రభుత్వం ప్రజలకు నరకం చూపించారని ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం వారి కుటుంబ లాభం కోసం పనిచేశారే తప్ప ప్రజల ఆకాంక్షలను కోరికలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఏ ఒక్క రంగాన్ని కూడా అన్ని వర్గాల వారిని కెసిఆర్ తమ స్వార్థం కోసం వాడుకున్నారే తప్ప ప్రజలు ఉద్యోగుల ప్రయోజనాల కోసం కూడా విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. అధికారం ఉందని ప్రభుత్వ భూములు దారా దత్తం చేసుకుని కోట్ల రూపాయలు సంపాదించుకున్న ఘనత కేవలం కల్వకుంట్ల కుటుంబానికి దక్కుతుందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బీ ఆర్ ఎస్ ప్రభుత్వ నాయకులు కబ్జా చేసుకున్న స్థలాలు అక్రమాలపై కొరడా ఝులిపిస్తూ పేదలకు ఆ భూములు పంచాలని సదుద్దేశంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం చేసిన అక్రమాలు అన్యాయాలపై ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగులకు విసుగు వచ్చే పార్టీకి గుణపాఠం చెప్పాలని ఉద్దేశంతో గత అసెంబ్లీ ఎన్నికల ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించి పెట్టారని ఇందుకు రాష్ట్ర ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలు ఉద్యోగులు ఏ నమ్మకంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారో తుచా తప్పకుండా వారి సమస్యలను నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ఉందన్నారు. అదేవిధంగా విశ్రాంతి ఉద్యోగులు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం శుద్ధితో పనిచేస్తుందన్నారు. మీ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తూ మరోవైపు బిజెపి పార్టీ ప్రభుత్వం ఎన్నికలు రాగానే మతాలు,కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. రాముడు అంటే కేవలం బీజేపీ రాముడు శివుడు అంటే కేవలం బిజెపి పార్టీ సొత్తు కాదని వారు అందరికీ దేవుళ్లేనని ఆయన అన్నారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడు ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ తాహెర్ బిన్ హందన్,మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు కేశవేణు, అన్వేష్ రెడ్డి, నరాల రత్నాకర్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవీందర్, జనరల్ సెక్రెటరీ బోజా గౌడ్, ఆశన్న, జగత్ రెడ్డి, దయాకర్, రంగయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ ప్రహరీ గోడ ప్రెసిడెంట్ కాపీ అందజేసిన ఎంపి అరవింద్




ఏర్గట్ల ప్రజాజ్యోతి మార్చ్ 11 :
మండల కేంద్రం లోని శ్రీ శివ మార్కండేయ దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎలేటి మల్లికార్జున్ రెడ్డి సహకారంతో ( 4 లక్షల రూపాయల ) ప్రొసీడింగ్ కాపీ అందజేసిన ఎంపీ ధర్మపురి అరవింద్... ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ... శ్రీ శివ మార్కండేయ దేవాలయనికి ప్రహరీ గోడ నిర్మాణానికి అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కి, ఏలేటి మల్లికార్జున్ రెడ్డి కి, హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ మెంబర్ తోకల నరసయ్య, చింత ప్రవీణ్, పద్మశాలి సంఘ అధ్యక్షులు కామని శివకుమార్, చిలుక గజానంద్, వాసం మనోజ్ కుమార్, చౌటి మనోహర్, ఆనందం గంగేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్తిగా బాజిరెడ్డి?

(మొదటిపేజీ తరువాయి..)
పెట్టి బలమైన అభ్యర్తులను బరిలో రంగంలోకిదించనుంది .
బిఆర్ఎస్ పార్టీలో ఎంతో మంది నాయకులు ఉన్నా ఏరికోరి నిజామాబాద్ గ్రామీణ నియోజకర్గం నుండి పోటీ చేసిన బాజిరెడ్డి గోవర్ధన్ పేరును ఖరారు చేసేందుకు భారాసా అదినాయకత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుంది. ఎంపి స్థానానికి ఎమ్మెల్సీ కవిత పోటీ చేస్తారని అందరు భావించారు. గత సందర్భాల్లో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి ఎక్కడి నుండి నిలబడితే అక్కడి నుండి పోటి చేస్తానని . ఒక వేళ తాను పోటీలో లేకపోతే అరవింద్ ను వెంటాడి ఓడిస్తానని శపథం చేసింది. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా బాజిరెడ్డి పేరును తీసుకురావడంతో ఆమె పోటీ నుంచి తప్పుకున్నట్లేనని దాంతో బిజెపి అభ్యర్ధికి గట్టి పోటి ఇవ్వడానికి ముందుకు సాగుతారని ప్రచారం జరుగుతోంది. గెలుపే లక్ష్యంగా పకడ్బందీ వ్యూహంతో కవిత ముందుకు సాగనున్నారు.



## రాజకీయాల్లో బాజిరెడ్డి ప్రస్థానం

బాజిరెడ్డి గోవర్ధన్ స్వగ్రామం సిరికొండ మండలంలోని చిమన్ పల్లి గ్రామం. 1973లో పోలీస్ పటేల్ గా పనిచేసి 1981లో చీమన్ పల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నికకావడంతో ఇక అక్కడి నుండి తన రాజకీయ జీవితాన్ని మొదలు పెట్టి అంచెలంచెలుగా ఎదుగుతూ ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారు. ఆర్మూర్, బాన్సువాడ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల్లో పోటీ చేసి విజయఢంకా మోగించారు. ఎక్కడి నుండి పోటి చేసినా గెలిచే లీడర్ గా పేరు తెచ్చుకున్నారు. ఈ నియోజకవర్గాల్లో ఇప్పటికి ఆయన అనుచరులు ఉన్నారు. మాస్ లీడర్ గా గుర్తింపుతో పాటు, కమిట్ మెంట్ కలిగున్న నాయకుడుగా ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు .ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీలో ఉద్దండులైన నాయకులు ఉన్నారు. ఎంపి స్థానానికి మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, అయన తమ్ముడు ఎన్ఆర్ఐ మహేష్ బిగాల,పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. వీరు టికెట్ ఆశిస్తున్న వారిలో ఉన్నగాని పార్టీ అధినాయకుడు కేసిఆర్ మాత్రం బీసీ సామజిక వర్గంలో బలమైన పట్టున్న బాజిరెడ్డి పేరును తెరపైకి తీసుకువస్తున్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఎక్కడ నుండి పోటి చేసినా గెలుస్తారన్న టాక్ ప్రజల్లో, పార్టీల్లో ఉంది. ఆర్మూర్ నిజామాబాద్ రూరల్ శాసన సభ నియోజకవర్గాల్లో బాజిరెడ్డి కి మంచి పట్టు ఉంది. గతంలో ఆర్మూర్,బాన్సువాడ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ నుండి పోటి చేసి రాజకీయాల్లో హేమాహేమీలైన అన్నపూర్ణమ్మ మాజీ మంత్రులు, డి. శ్రీనివాస్, పోచారం శ్రీనివాస్ రెడ్డీలపై గెలిచిన చరిత్ర ఆయనకే దక్కింది.అలాగే జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల నియోజక వర్గాలతోపాటు నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోనూ బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ ప్రాంతాల్లో మున్నూరు కాపు సామాజిక వర్గం ఓట్లు అత్యధికంగా ఉండడంతో బాజిరెడ్డికి కలిసోచ్చే పరిణామం. నిజామాబాద్ అర్బన్ నిజామాబాద్ రూరల్, బోదన్. ఆర్మూర్ నియోజకవర్గాలు గతంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పది సంవత్సరాలు పదవిలో ఉన్నారు. ఇక్కడ నాయకత్వ లోపంతో పార్టీలో కొంత లోటుగా కనిపిస్తున్న కార్యకర్తలతో ఉమ్మడిజిల్లాల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమావేశాలు జరుపుతూ భారాసా ఎంపి అభ్యర్థి స్థాయిలో ప్రచారం చేసి బాజిరెడ్డి గెలుపుకోసం అన్ని తానై కృషి చేస్తానని భరోసా కలిపిస్తున్నారన్న ప్రచారం సాగుతుంది.

# ముంబైలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 11:
అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని మహిళ జాగృతి సేవా సంస్థ అధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సంఘర్ష్ నగర్ సెక్టర్ 32 ప్రణాంగంలో మహిళల ఉత్సవం నిర్వహించారు. ఆరంభంలో జ్ఞానజ్యోతి సావిత్రిమాయి పూలే స్మృతికి సాక్షిగా ఆమె చిత్రపటానికి ప్రముఖ మహిళ మణులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మేజిసియన్ ప్రదీప్ కామత్ అద్భుతమైన మేజిక్ షో నిర్వహించారు. ఈ మేరకు సరిత చౌవల్ వారి టీంచే ఓ మంచి నాటిక ప్రదర్శించారు. ఐడియా గ్రూప్ వారిచే "మై ఔరత్ హు" అనే హింది నాటికను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కార్మిక నేత రమేష్ చౌవల్ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని సవిస్తరంగా వివరించారు. "యాత్ర ఎక్ రాహా" కు చెందిన సోషల్ వర్కర్ డాక్టర్ సుచరిత కనకరత్నం గారు ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాల్ని వివరిస్తూ, మీకోసం కూడా అన్ని విధాలుగా సహకరిస్తానని మహిళ లోకానికి ఆమె ఈ సందర్భంగా హామీచ్చారు. ఈ సాంస్కృతిక ఉత్సవంలో స్థానిక శివసేన పార్టీ కౌన్సిలర్ ఈశ్వర్ తైయిడే, ఆశాతాయి తైయిడే, డాక్టర్ నర్మదా రెడ్డి, టీచర్ ఎంతత మౌర్య, ఆశా దందార్, వీరికి సహాయకులుగా ఇద్దరు ఎడిటర్లు చింతల లక్ష్మణ్, సిరిమల్లె శ్రీనివాస్ లతోపాటు ప్రముఖ బహుజన సంఘాల నాయకులు పాల్గొని, మహిళ దినోత్సవానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అప్పుల బాధతో ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**రుద్రూర్, మార్చ్ 11 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండలంలోని చిక్కడపల్లి గ్రామానికి చెందిన మచ్కురి శంకర్ వయస్సు (38) అనే వ్యక్తి తన ఆర్థిక పరిస్థితులు బాగా లేక, కుటుంబ పోషణకై అప్పులు చేశాడని, అట్టి అప్పులను తిరిగి తీర్చలేక తనలో తాను బాధపడి జీవితంపై విరక్తి చెంది నిన్న తేదీ : 10 - 3 - 2024 రోజున చిక్కడపల్లిలోని తన ఇంట్లో మిద్దె పైన ఉరివేసుకొని మృతి చెందినట్లు రుద్రూర్ ఎస్సై మహేందర్ తెలిపారు. శంకర్ కి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య జానకి ఫిర్యాదు మేరకు రద్రుర్ ఎస్సై మహేందర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# పరీక్షా సామాగ్రి పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు



**(ప్రజాజ్యోతి, నందిపేట్)**
నందిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు సోమవారం పూర్వ విద్యార్థులు (1989-90) పరీక్షా సామాగ్రి (ప్యాడ్,స్కెల్, పెన్నులు, పీన్సిల్, ఏరిజర్) పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఇస్తున్నట్టుగానే ఈ సంవత్సరం కూడ ఇచ్చినమని పూర్వ విధ్యార్థి ప్రముఖ రాజకీయ వేత్త సిలిండర్ లింగం అన్నారు. ఇట్టి సామాగ్రి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు పూర్వ విద్యార్థుల అయినటువంటి సిలిండర్ లింగం మురళీధర్ గౌడ్ సాయిరాం మోహన్ గంగారెడ్డి సంజీవ్ రాజేందర్ భోజ గౌడ్ లక్ష్మీనారాయణ సుధాకర్ భోజన హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 95 ఫిర్యాదులు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 11**
సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు ట్రైనీ ఐ.ఏ.ఎస్ కిరణ్మయిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను వెంటదివెంట పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అబాకస్ వేదిక్ మాథ్స్ లో రాష్ట్ర జిల్లా టాపర్లుగా శ్రీ వేద విద్యార్థులు

**కోటగిరి, మార్చి 11, ప్రజా జ్యోతి,**
అబాకస్ వేదిక్ మ్యాథ్స్ లో కోటగిరి మండల కేంద్రానికి చెందిన శ్రీ వేద హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర జిల్లా స్థాయిలో టాపర్లుగా నిలిచారు ఆదివారం జిల్లా కేంద్రంలో ఎస్ఎంటి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీలను నిర్వహించారు నిజామాబాద్ కామారెడ్డి అదిలాబాద్ నిర్మల్ ఇతర జిల్లాల నుంచి సుమారు 50 పాఠశాలలపైనే వేలాదిమంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు ఈ పోటీలలో శ్రీ వేద పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని స్నేహ ఏడవ తరగతి విద్యార్థి అరవింద జిల్లా స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచారు రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరిచి గెలుపొందారు జిల్లాస్థాయిలో శ్రీ వేద పాఠశాలకు 20 బహుమతులు అందాయి శ్రీ వేద పాఠశాల విద్యార్థులు జిల్లాలో ప్రథమ ద్వితీయ స్థానంలో నిలవడంతో పాటు కన్సోలేషన్ ఇతర బహుమతులను సాధించారు రెండవ తరగతి నుంచి 8వ తరగతి వరకు శ్రీ వేద విద్యార్థులు సుమారు 25 మంది విజేతలుగా నిలిచారు ఈ పోటీలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడలు ప్రశంసా పత్రాలను



నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ నగర మేయర్ నీతూ కిరణ్ తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాస్ చేతుల మీదుగా వీటిని అందుకున్నారు సోమవారం కోటగిరి మండల కేంద్రంలో ఈ విద్యార్థులను శ్రీ వేద పాఠశాల యజమాన్యం అభినందించింది అబాకస్ వేదిక్ మ్యాథ్స్ లో జిల్లాస్థాయి ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులతో పాటు ఇతర విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ తేల రవికుమార్ కరస్పాండెంట్ అక్షర అభినందించారు శ్రీ వేద పాఠశాల పేరును కోటగిరి మండల ఖ్యాతిని జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో నిలిపినందుకు విద్యార్థులను అభినందించారు అబాకస్ గైడ్ టీచర్లు అను మాధవి, సుప్రియ, లను ప్రశంసించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాయినాథ్, భీమ్రావు, నాగరాజు, షామిలి, సంగీత, గౌతమి, కావ్య, తబాసం, పూజ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ ఛైర్మన్ ను బర్తరఫ్ చేసి ఎన్నికల ఎలెక్ట్రోల్ బాండ్లను వెంటనే విడుదల చేయాలని సిపిఎం డిమాండ్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 11:**
సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ ముందు ధర్నా నిర్వహించి మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అంతకుముందు సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఎన్నికల బాండ్ల పేరుతో రాజ్యాంగ విరుద్ధంగా నిధులను సేకరించటాన్ని సుప్రీంకోర్టు తప్పుపడుతూ మార్చ్ ఆరో తేదీ లోపు ఎన్నికల elaktoral బాండ్ల వివరాలను వెంటనే ఎన్నికల కమిషన్కు సమర్పించాలని ఆదేశించినప్పటికీ. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాజమాన్యం గడువు ముగిసేటప్పుడు మరొక 116 రోజులు సమయం ఇవ్వాలని అడగటం జరిగింది. ప్రధానంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం ఒత్తిడికి తలొగ్గి బ్యాంకులో జరిగే అన్ని లావాదేవీలు ఆన్లైన్ విధానంలోనే కొనసాగుతున్నప్పటికీ ఎన్నికలు ముగిసే వరకు సమయాన్ని కోరటం అంటే బిజెపి ఒత్తిడికి తలకి వారికి సహాయం చేయడమే అవుతుందని ఆయన విమర్శించారు. అందువలన స్టేట్ బ్యాంక్



ఆఫ్ చైర్మన్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని ,ఎన్నికల ఎలెక్టోరల్ బాండ్లను వెంటనే విడుదల చేయాలని వాటిని ఎన్నికల కమిషన్కు సమర్పించాలని ఆయన డిమాండ్ చేశారు బిజెపి పెద్ద పెద్ద లకు సహాయం చేయటంతో వారి ద్వారా ఆర్థిక లబ్ధిని పొంది ఎన్నికల్లో ఎన్నికైన ప్రభుత్వాలను లొంగదీసుకోవటానికి ప్రయత్నించటం జరుగుతుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, పి వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు పెద్ది సూరి, సుజాత మరియు కటారి రాములు, నల్వాల నరసయ్య, మున్నాభాయ్, పద్మ, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల్లో ఒకరి పై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు 841మంది గైర్ హజర్

**నిజామాబాదు , ప్రజాజ్యోతి మార్చ్ 11**
సోమవారం జరిగిన మొదటి సంవత్సరం అర్థశాస్త్రం, భౌతిక శాస్త్రం పరీక్షల్లో జిల్లాలో ఒకరి పై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాగా, 841 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్ హాజరు అయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ రఘురాజ్ తెలియజేశారు. నిజామాబాద్ జిల్లాలోని నవీపెట్ మోడల్ కళాశాలలో ఓ విద్యార్థిని చీటీలు రాస్తూండగా ఫ్లైయింగ్ స్క్వాడ్ లు పట్టుకుని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలిపారు. జిల్లాలో ఈరోజు 95.7 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, స్క్వాడ్ ల ఆధ్వర్యంలో 50పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని తెలియజేశారు. ఇప్పటి వరకు జిల్లాలో 8 మంది విద్యార్థుల పై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ రఘురాజ్ తెలిపారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ రఘురాజ్ 4 కళాశాలలు, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ రవికుమార్, శ్రీ రజియుద్ధిన్ అస్లాం, శ్రీ దేవరామ్ లు 7 పరీక్ష కేంద్రాలను, హై పవర్ కమిటీ డాక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో 6 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్లు 25 పరీక్ష కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ లు 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారని తెలియజేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ రఘురాజ్ తెలిపారు. జిల్లాలో మొత్తం 19,454 మంది విద్యార్థులకు గాను 18,613 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని అన్నారు.

# మార్చి 8 మహిళల సంకెళ్లు తెంచిన దినం

**ప్రగతిశీల మహిళా సంఘంలి(POW) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. గోదావరి**



**బోధన్ మార్చ్ 11 ( ప్రజా జ్యోతి )**
మార్చి 8 అంటే శ్రామిక మహిళల బానిస సంకెళ్లను తెంచేసిన దినమని ప్రగతిశీల మహిళా సంఘం (POW) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.గోదావరి వివరించారు. సోమవారం రోజు బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామంలో ప్రగతి శీల మహిళా సంఘం (%ూఔ% )ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి. గోదావరి మాట్లాడుతూ 1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో పరిశ్రమలలో పనిచేసే మహిళా కార్మికులు పనిగంటల తగ్గింపు, పని ప్రదేశాల్లో సౌకర్యాల కల్పన, పురుషులతో సమాన వేతనం కోసం తొలి అడుగు వేశారని అది 146 మంది కాల్చివేతకు దారితీసిందని ఆ వీరనారీమణుల బలిదానం ఆధునిక మహిళల అభ్యున్నతికి తదుపరి సాధించిన సాధికారతకి, విజయాలకు, విశ్వాసాలకి స్ఫూర్తిగా నిలిచిందని వివరించారు. నేడు సమాజంలో సగభాగమైనా మహిళల హక్కుల కోసం సమానత్వ సాధన కోసం లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడాల్సిన కర్తవ్యాన్ని కొనసాగించాలని గుర్తుచేసే రోజు అని తెలిపారు. కేంద్రంలో మోడీ నాయకత్వంలో బిజెపి అధికారంలోకి వచ్చాక బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై అఘాయిత్యాలు అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయి అన్నారు.ఒకనాడు స్త్రీల పాలిట శాపంగా మారిన దురాచారాలు రాజారాం మోహన్ రాయ్, గురజాడ అప్పారావు లాంటి సంఘ సంస్కర్తలు కృషి ఫలితంగా రూపుమాపబడితే నేడు మరల వాటిని పునరావృత్తం చేస్తున్నారని ఇది మనువాద భావజాలాన్ని ప్రోత్సహించడమేనని తీవ్రంగా విమర్శించారు. నాటి నారీ మణుల పోరాట స్ఫూర్తితో మోడీ మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని వి గోదావరి పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో బి. నాగమణి, అమ్దాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ సిర్ప మంజుల సీ పీ ఐ (ఎం ఎల్ ) మాస్ లైన్ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి మల్లేష్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు నర్సక్క, బీపాషా బేగం, ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకురాలు రెహానా బేగం, భీమయ్య, మరియు రుక్మా, కవిత, సావిత్రి, లక్ష్మి , గంగామణి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు భూమి పూజ

**సిరికొండ, మార్చ్ 11 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
మండలంలోని కొండూరు గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సహకారంతో ఐదు లక్షల రూపాయల సీసీ రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు అనంతరం సొసైటీ చైర్మన్ చెల్లెం గంగాధర్ మాట్లాడుతూ.... రూరల్ ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో పలు సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సురేష్ రెడ్డి సీనియర్ నాయకులు చల్ల రాజారెడ్డి, వీడిసి చైర్మన్ అన్నం లింగారెడ్డి, మిద్దెల రవీందర్ రెడ్డి, నర్మల భాస్కర్ రెడ్డి, ఆర ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. చిన్నవాల్గోట్ గ్రామంలో వీధి నంబర్ వన్ లో ఐదు లక్షల రూపాయలతో మంజూరు చేసిన సిసి రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు.



# జీరో కరెంట్ బిల్ అవస్థలు



**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 11**
జీరో కరెంట్ బిల్ పథకానికి లబ్దిదారుల అవస్థలు.ప్రజా పాలనలో భాగంగా గృహ జ్యోతి 'జీరో కరెంట్ బిల్' రాని లబ్ధిదారులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు.లబ్ధిదారులు ఎగబడుతు గృహ జ్యోతి పథకానికి మళ్ళీ అప్లై చేసుకున్నారు.అధికారులు 5 కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకొని ఆన్లైన్లో వన్ టైం పాస్ వార్డ్ నమోదు చేసుకొని జీరో కరెంట్ బిల్ కీ లబ్ధిదారులను అర్హులను చేశారు.

# నర్సరీలో మొక్కలను పరిశీలించిన ఎంపీడీవో



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 11 :**
నర్సరీ లోని మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో శంకర్ సూచించారు. రెంజల్ మండలంలోని నీలా, కందకుర్తి, పేపర్ మిల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి నర్సరీ లను సోమవారం ఎంపీడీవో పరిశీలించారు. వేసవి కలం సమీపిస్తున్న సందర్భంగా నర్సరీలో మొక్కల పెరుగుదలకు నిత్యం నీరును అందిస్తూ ఉండాలని, నిర్లక్ష్యంగా లక్ష్యంగా ఉండవద్దని క్షేత్ర సహాయకున్ని ఆదేశించారు. నర్సరీలో ఉన్న మొక్కల సంరక్షణను ఎప్పటికప్పుడు పర్వేక్షించాలన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో 100% ట్యాక్సను కూడా వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట సూపర్డెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు రాణి, అమ్రిన్ బేగం, క్షేత్ర సహాయకులు ఉన్నారు.

# క్షేత్రస్థాయిలో పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 11 :**
క్షేత్రస్థాయిలో వరి పంటలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ పరిశీలించారు. రెంజల్ మండలంలోని బాగేపల్లి గ్రామ శివారులో గల వరి పంటలను సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వేసవికాలం పంటకు కావలసిన నీరు పలు రకాల మందుల స్ప్రే ల వివరాలపై పూర్తిస్థాయిలో రైతులను అడిగి తెలుసుకున్నారు. వరి పంట దిగుబడి వచ్చేందుకు చేయవలసిన వాటి యొక్క వివరాలను అడిగి, రికార్డుకు నమోదు చేసిన వాటిని పరిశీలించారు. అంతకు కావాల్సిన నీటి లభ్యత మరియు కోత యొక్క వివరాలను తెలుసుకున్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి, ఏఈఓ కవిత రైతులు సురేందర్ గౌడ్, సుదర్శన్, ఇస్మాయిల్, నాగయ్య రైతులు తదితరులు ఉన్నారు.



# నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిద్దాం, ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకుందాం

***పేదలకు విద్యను దూరం చేయడానికే NEP 2020***

***రఘురాం ఏ ఐ ఎస్ ఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు***

***రెహమాన్, ఏ ఐ ఎస్ ఫ్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్***

***ఎన్ ఈ పి వ్యతిరేకంగా ఏ ఐ ఎస్ ఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీ లో సంతకాల సేకరణ***




**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి మార్చ్ 11:** ద అణగారిన వర్గాలకు విద్యను దూరం చేసే, నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ ఎన్ ఈ పి జాతీయ కౌన్సిల్ సభ్యులు పిలుపునిచ్చారు. వ్యతిరేకంగా తెలంగాణ యూనివర్సిటీలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘురాం విద్యా కాషాయీకరణ, విద్యా ప్రైవేటీకరణ కోసమే నూతన విద్యా విధానాన్ని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం-2020 సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు తిరస్కరించాలని కోరారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని, దానిలో భాగమే కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం-2020 తీసుకొచ్చారని విమర్శించారు. విద్యా కార్పొరేటికరణ, కాషాయికరణ చేయాలని కేంద్రం కుట్ర పన్నుతోందని అన్నారు. దేశంలో జాతీయ విద్యా విధానం వల్ల దాదాపు 90% విద్యార్థులు నాణ్యమైన విద్య పొందే హక్కును కోల్పోతారని, విద్యా వ్యాపారీకరణ వలన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు సామాజిక న్యాయం దూరం చేసే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వానికి బదులు హిందుత్వ రాజ్యాన్ని స్థాపించడానికి బాటలు వేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో ప్రైవేటు విశ్వవిద్యాలయలను,విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతిస్తారని తెలిపారు. ఇప్పటికే పేద వర్గాలకు అందని ద్రాక్షగా మారిన విద్య, NEP అమలుతో విద్యకు మరింత దూరం చేయబడుతారని తెలిపారు. ప్రభుత్వ యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం NEP కి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. మేధోమథనానికి కేంద్రాలైన యూనివర్సిటీ విద్యార్థులు NEP కి వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. సంతకాల సేకరణ కార్యక్రమానికి మద్దతు తెలిపిన తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ పున్నయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ చారి, స్వామి, పీడీ ఎస్యు జిల్లా కార్యదర్శి కరక గణేష్, ఎస్ ఫ్ ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విఘ్నేష్, పీడీ ఎస్ యూ జిల్లా కార్యదర్శి జన్నారం రాజేశ్వర్. కార్యక్రమంలో పాల్గొన్న నిజామాబాద్ నగర సహాయ కార్యదర్శి నవీన్ కృష్ణ, యూనివర్సిటీ నాయకులు అజయ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలి

**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 11 :**
పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని మండల విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయులు గణేష్ రావు అన్నారు. రెంజల్ మండలంలోని ధూపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతిలో పరీక్షల్లో విద్యార్థులు భయాన్ని వీడి ప్రశాంతమంతమైన వాతావరణంలో పరీక్షలను రాసి, మంచి ఫలితాలను సాధించి, తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతికి చెందిన



విద్యార్థులు వేడుకోలు పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు డాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు, కార్యదర్శులు సోమలింగం గౌడ్, సాయి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, పరమేశ్వర్, సాయన్న, రాజేశ్వర్, లక్ష్మీదేవమ్మ, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఇంటింటా సర్వే చేపట్టిన వైద్యాధికారులు



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 11 :**
రెంజల్ మండలంలోని దూపల్లి, వీరన్న గుట్ట ,కూనేపల్లి గ్రామాలలో ఇంటింటా సర్వేను వైద్యాధికారులు చేపట్టినట్లు ఆరోగ్య విస్తీర్ణ అధికారి శ్రవణ్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయా గ్రామాలలో లేప్రోజ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంలో ఇంటింటి కి వెళ్లి ఎవరి కైన రాగి రంగులో దురద లేని, స్పర్శ లేని మచ్చలు, కాళ్ళు చేతుల నరాలలో వాపు నొప్పి మరియు బలహీనత మరియు తిమ్మిర్లు , ముఖము పై మరియు చేవి బయట నూనె పుసినట్లు ఉండడం మొదలగు లక్షణాలు కనిపించినచో అనుమానితులుగా గుర్తించడం జరుగుతుందన్నారు. అనంతరం డాక్టర్ గారి వద్దకు పంపాలి డాక్టర్ గారు రోగ నిర్ధారణ చేసిన చికిత్స డాక్టర్ సలహా మేరకు అందించాలి. ఈ సర్వే ను 11/3/24 నుండి 24/3/24 వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

# పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

***బోధన్ ఎసిపి శ్రీనివాస్***

**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 11 :**
రాబోయే రంజాన్ పండుగను సోదరులు ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని బోధన్ ఎసిపి శ్రీనివాస్ సూచించారు. సోమవారం రెంజల్ మండలంలోని సాటపూర్ రైతువేదికలో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రంజాన్ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, బయట వ్యక్తుల మరియు సోషల్



మీడియాలో వచ్చే వాటిని నమ్మి వివాదాలకు దారితీయకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. కుల మతాలకు అతీతంగా కూడా పండుగను ఒకరి సహకారంతో ఒకరు కలిసిమెలిసి నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో బోధన్ రూరల్ సీఐ నరేష్, ఇంచార్జ్ ఏఎస్ఐ రవీందర్, మైనార్టీ సోదరులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా వీరభద్ర స్వామి జాతర మహోత్సవం



రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 11: మండలంలోని వీరన్న గుట్ట వీరభద్ర స్వామి జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం జాతర మహోత్సవ సందర్భంగా ఉదయం నుండి ఈరోజు వీరభద్ర స్వామికి ప్రత్యేకంగా అభిషేకాలు పూజా కార్యక్రమాలను నిర్వహించగా, స్వామి వారిని భక్తులు మహిళలు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. రెంజల్ గ్రామం నుండి మహాశివరాత్రి ఉపవాస దీక్షలను ముగించిన రోజు తర్వాత మొదటి రోజున స్వామివారిని గ్రామం నుండి ఊరేగింపుగా తీసుకోవచ్చు స్వామివారికి పూజ కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం రథోత్సవాన్ని చేపట్టారు. రెండు రోజులపాటు జాతర మహోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, మహిళలు, భక్తులు యువతీ, యువకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది

**ఏర్గట్ల ప్రజాజ్యోతి మార్చ్ 11 :**
మండలంలోని తొర్తి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ జ్యోతి 200 యూనిట్ల లోపు ఉచిత



విద్యుత్ సోమవారం తొర్తి గ్రామంలో గృహ జ్యోతి లబ్ధిదారులు జీరో బిల్లు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు కౌడ బుమేష్, గ్రామ అధ్యక్షులు మహేష్, మండల నాయకులు గంగమోహన్, సుమన్ గౌడ్, యూత్ అధ్యక్షులు అద్వాళ గంగాధర్, కార్యకర్తలు సంతోష్, సలిది బుమేష్, ఆకుల రమేష్ జంబుక శంకర్, సురేష్ కుండ మధు తదితరులు పాల్గొన్నారు.